సమన్వయంతో ప్రభల ఉత్సవాన్ని నిర్వహించుకుందాం

అంబాజీపేట: సంక్రాంతి పండగను పురస్కరించుకుని ఏటా నిర్వహించే ప్రభల ఉత్సవాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రభల కమిటీ సభ్యుల సమన్వయంతో ఘనంగా నిర్వహించుకుందామని కొత్తపేట ఆర్డీవో పి.శ్రీకర్, డీఎస్పీ గోవిందరావు అన్నారు. ఏకాదశ రుద్రుల ప్రభల తీర్థంపై మొసలపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద ఆర్డీవో శ్రీకర్, కొత్తపేట రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీఓ శ్రీకర్, డీఎస్పీ గోవిందరావు సమావేశం గురువారం నిర్వహించారు. ఉత్సవాన్ని విజయవంతం చేసేలా అందరూ సహకరించాలని వారు కోరారు. సమావేశంలో సర్పంచ్ జల్లి బాలరాజు, ఎంపీటీసీలు నాగబత్తుల సత్యనారాయణ, పబ్బినీడి రాంబాబు, దంతులూరి శ్రీనురాజు, దంతులూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

దుర్భర స్థితిలో హాస్టళ్లు

మలికిపురం: పేద విద్యార్థులకు అండగా ఉండే సంక్షేమ హాస్టళ్లను ప్రభుత్వం గాలికి వదిలేసిందని మాజీ మంత్రి, రాజోలు వైఎస్సార్ సీపీ కోఆర్డినేటరు గొల్లపల్లి సూర్యారావు పేర్కొన్నారు. గురువారం మలికిపురంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుత సంక్షేమ హాస్టళ్లలో పరిస్థితి దుర్భరంగా ఉందన్నారు. పిల్లలకు సరైన ఆహారం లేదని, కనీస వసతుల్లేవని, కాస్మోటిక్స్ లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టులు జోక్యం చేసుకుంటే తప్ప హాస్టళ్ల దుస్థితి కూడా ఈ రోజు బయటకు రాలేదని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు జానీకరామ్, నారాయణ రావు, సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి కార్పొరేట్ వైద్య సేవలు

రావులపాలెం: అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు ముఖద్వారమైన రావులపాలెం వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చెందుతుంది. వైద్య రంగంలో అత్యధిక సదుపాయాలతోపాటు నూతన టెక్నాలజీలని అందిపుచ్చుకుంది. ఈ నేపథ్యంలో వైద్య సేవలు మరింత అందుబాటులోకి వస్తున్నాయి. స్థానికంగా ఏర్పాటు చేసిన భవాని మల్టీ స్పెషాలిటీ అండ్ లాప్రోస్కోపిక్ ఆసుపత్రిలో పాముకాటు, తేలు కాటు, పురుగుమందు, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి 24 గంటల పాటు అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి. అదే విధంగా కార్పొరేట్ స్థాయిలో జరిగే లాప్రోస్కోపీ సర్జరీ, జనరల్ సర్జరీ, ఎండోస్కోపీ, కొలనోస్కోపి, ఐసీయూ, ఎమర్జెన్సీ, సాధారణ ప్రసవాలు, సిజేరియన్, సంతాన సాఫల్య సేవలు, డిజిటల్ ఎక్స్‌రే, ఈసీజీ, ల్యాబ్, ఫార్మసీ, తదితర వైద్యసేవలు అందుబాటులో ఉంచినట్టు డాక్టర్ ఎంఆర్ఎల్ భీమారెడ్డి తెలిపారు. అలాగే స్థానిక నేషనల్ హైవేను ఆనుకుని ఏర్పాటు చేసిన ప్రగతి నర్సింగ్ హోమ్‌లో ఆర్థోపెటిక్, ఎమర్జెన్సీ, జనరల్ సర్జరీలను అందించడంతోపాటు గైనకాలజీ సేవలు అందిస్తున్నామని డాక్టర్ కర్రి బలరామరెడ్డి, కర్రి అనంతలక్ష్మి, కర్రి సందీప్ రెడ్డి తెలిపారు. స్థానిక శ్రీ రాఘవేంద్ర కంటి ఆసుపత్రిలో కంటికి సంబంధించిన వైద్య సేవలను అందిస్తున్నట్టు డాక్టర్ గంధం రామారావు, డాక్టర్ యాళ్ళ సాయి కేశవ, గంధం పద్మప్రియాంక తెలిపారు.


కోనసీమ ముఖద్వారం రావులపాలెం వ్యూ

గ్రామీణ ప్రజలకు అత్యాధునిక నేత్ర వైద్య సేవలు

పెదపూడి: అనపర్తి నారాయణరెడ్డి కంటి ఆస్పత్రిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన రోబోటిక్ లేజర్ లాసిక్ శస్త్రచికిత్స అందుబాటులో ఉందని నేత్ర వైద్య నిపుణుడు తేతలి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. అనపర్తి, పరిసర గ్రామాల ప్రజలకు 50 ఏళ్లుగా కంటి వైద్యం అందజేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఆధునిక పరికరాలతో, అత్యాధునిక సేవలను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. తేతలి సత్యనారాయణరెడ్డి తనయుడు డాక్టర్ వెంకటరామిరెడ్డి, కోడలు డాక్టర్ సంధ్యారెడ్డి కంటి వైద్యంలో ఎప్పటికప్పుడు ఆధునిక పరిజ్ఞానాన్ని సామాన్యులకు అందుబాటులో తీసుకువస్తున్నారన్నారు.

సంతాన సాఫల్యం సులభతరం

కాకినాడ క్రైం: ఉభయ గోదావరి జిల్లాల పరిధిలోని రాజమహేంద్రవరం, కాకినాడ నగరాల్లో లండన్ ఐవీఎఫ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ చంద్రారెడ్డి తెలిపారు. 2015లో విశాఖపట్నంలో తొలి బ్రాంచ్ ప్రారంభించినట్లు చెప్పారు. సంతానోత్పత్తి చికిత్సలో విశేష సేవలందిస్తోందన్నారు. ప్రపంచ ప్రఖ్యాత జెనోమిక్ ఫెర్టిలిటీ అనాలసిస్ టెక్నాలజీని లండన్ ఐవీఎఫ్ అందిపుచ్చుకుందన్నారు. జీనీఫెమినా, జీనీ యాండ్రో అనే అధునాతన సాంకేతిక ప్రక్రియల ద్వారా పురుషులతో పాటు మహిళలల్లోనూ వంధ్యత నివారణకు చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు. జీన్ టెక్, జీఎఫ్ఏ టెక్నాలజీల సాయంతో జీనీఫెమినా, జీని యాండ్రో చికిత్సా విధానాలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. యూకేలో శిక్షణ పొందిన వైద్య నిపుణులను ఈ చికిత్సల కోసం వినియోగిస్తున్నామన్నారు. పునరుత్పత్తి వైఫల్యాలను కనుగొనేందుకు చేసిన కృషికి గాను టైమ్స్ గ్రూప్ ద్వారా ఏపీ బెస్ట్ అవార్డును అందుకున్నామని చెప్పారు. జీన్‌టెక్ వ్యవస్థాపకులు, చీఫ్ సైన్స్ అధికారి డాక్టర్ అనురాధా ఉడుముడి పునరుత్పత్తి చికిత్సా విధానాలలో సాంకేతికతను జోడించేందుకు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు.


జీన్‌టెక్ సంస్థతో సాంకేతిక ఒప్పందాలను కుదుర్చుకుంటున్న లండన్ ఐవీఎఫ్ ప్రతినిధులు

కొత్తపేటలో భాస్కర్ ఐవీఎఫ్ వైద్య సేవలు

కొత్తపేట: తల్లిదండ్రులు అవ్వాలనుకునే వారి కలను సాకారం చేసేందుకు కొత్తపేటలో 'భాస్కర్ ఐవీఎఫ్ ఫెర్టిలిటీ సెంటర్' అంతర్జాతీయ అత్యాధునిక ఫెర్టిలిటీ ట్రీట్‌మెంట్‌తో అందుబాటులోకి వచ్చింది. ఇది అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తుంది. భాస్కర మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి అనుబంధంగా ప్రసూతి, సంతాన సాఫల్యతా వైద్య నిపుణురాలు డాక్టర్ వీ ప్రదీప్తికరుణ ఆధ్వర్యంలో ఐవీఎఫ్ ఫెర్టిలిటీ ట్రీట్‌మెంట్ అందిస్తున్నారు. ఇదే ఆస్పత్రిలో జనరల్ వైద్యుడు డాక్టర్ మెంటే ఉదయ భాస్కరరావు, చిన్న పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ మెంటే శ్రీధర్‌నాయుడు ఆయా విభాగాల వైద్య సేవలందిస్తున్నారు.


డాక్టర్ ప్రదీప్తికరుణ

కోనసీమ జిల్లాలో అత్యాధునిక సేవలు

మామిడికుదురు: కోనసీమ జిల్లాలో అత్యాధునిక వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. గతంలో వైద్య సేవల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. ప్రజల ముంగిటకే వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. లేజర్ ట్రీట్‌మెంట్, ఐవీఎఫ్ వంటి అధునాతన సేవలను ప్రజలు కోనసీమ జిల్లాలోనే నేరుగా పొందుతున్నారు.

ధనవర్ష సొసైటీ టర్నోవర్ రూ.75 కోట్లు

మామిడికుదురు: ధనవర్ష సొసైటీ టర్నోవర్ రూ.75 కోట్లు ఉందని చైర్మన్ కంకిపాటి ప్రసాద్ గురువారం తెలిపారు. బ్యాంకు 12 మంది సభ్యులతో 1999లో ప్రారంభించారని, ప్రస్తుతం ఏడు బ్రాంచిలతో విస్తరించిన, 28 వేల మంది సభ్యులతో ఏడు బ్రాంచిలు ఉన్నాయన్నారు. పి.గన్నవరం, అమలాపురం, మలికిపురం, రావులపాలెం, తాటిపాక, ముమ్మిడివరం, రాజమండ్రి బాంచ్‌ల్లో 130 ఫీల్డ్ స్టాఫ్, ఆఫీస్ స్టాఫ్ సభ్యులకు సేవలందిస్తున్నారని తెలిపారు. ధనవర్ష సంఘాల పరిధిలోని 535 మంది మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇచ్చామన్నారు. యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ ద్వారా ఒక లక్ష రూపాయలు ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. కోనసీమ జిల్లాలోని ప్రముఖ ఆస్పత్రుల్లో సభ్యులకు డాక్టర్ల అపాయింట్‌మెంట్ సదుపాయం కల్పిస్తూ వారికి ధనవర్ష అండగా నిలుస్తుందన్నారు.

ఆధునిక వైద్యం.. పట్టణ వాసులకు వరం

- కార్పొరేటు వైద్యానికి చిరునామా 'కిమ్స్'
- కేర్ ఆస్పత్రికి ఎక్స్‌లెన్స్ అవార్డు

అమలాపురం టౌన్: అమలాపురంలోని కిమ్స్ బోధనాసుపత్రి ద్వారా ఇప్పటికే ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుతున్నాయి. ఈ వైద్య కళాశాల ద్వారా ఏటా దాదాపు వంద మంది వైద్య విద్యార్థులు అత్యుత్తమ వైద్యులుగా బయటకు వెళ్లి వైద్య వృత్తిలో విశేషంగా రాణిస్తున్నారు. గతంలో కోనసీమ కేంద్రంగా సేవలు అందించిన ఈ బోధనాసుపత్రి ఇప్పుడు అమలాపురం జిల్లా కేంద్రం అయ్యాక వైద్య సేవలను మరింత విస్తరిస్తోంది. ముఖ్యంగా కిమ్స్ ఆధ్వర్యంలో ఆయువు భరోసా, కమాండ్ సెంటరు అనే రెండు సరికొత్త ప్రక్రియలు అందుబాటులోకి వచ్చాయి. ఇక కమాండ్ సెంటర్ ద్వారా సకాలంలో వైద్యం అందించడమే కాక పాటు వైద్య ఖర్చులను తగ్గించేలా ఆన్‌లైన్ విధానం అందుబాటులోకి రానుంది.

వైద్య రంగంలో అందిస్తున్న విశేష సేవలకు గాను అమలాపురంలోని కోనసీమ కేర్ జనరల్ అండ్ ఎమర్జెన్సీ ఆసుపత్రికి న్యూఢిల్లీలోని వుయ్‌కేర్ ఫౌండేషన్ ఎక్స్‌లెన్స్ అవార్డును ప్రకటించింది. రోగాలకు సకాలంలో చికిత్స అందించేందుకు అవకాశం కలుగుతుంది. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కారెం రవితేజ ఈ అవార్డును ఫౌండేషన్ ప్రతినిధుల నుంచి అందుకున్నారు. కరోనా సమయంలో కోనసీమ కేర్ ఆసుపత్రి ద్వారా పేద ప్రజలకు సకాలంతో వైద్య సేవలు అందించి పలువురి మన్ననలు పొందారు.

అంతర్వేది క్షేత్రంలో ఆర్డీవో పర్యటన

సఖినేటిపల్లి: వచ్చే నెల 4వ తేదీ నుంచి 13వ తేదీ వరకూ అంతర్వేది దేవస్థానంలో నిర్వహించనున్న శ్రీలక్ష్మీనరసింహస్వామివారి వార్షిక దివ్య తిరు కల్యాణ మహోత్సవాలును పురస్కరించుకుని గురువారం కల్యాణ ఉత్సవ ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో అమలాపురం ఆర్డీవో కె.మాధవి పరిశీలన చేశారు. తీర్థంలో ఆర్టీసీ పార్కింగ్ స్థలం, తెప్పోత్సవం చెరువు, పౌర్ణమి రోజు సముద్ర స్నానం అనంతరం స్వామి సేదతీరే వసంత మండపం, రథం వెళ్లే మార్గాలను ఆర్డీవో పరిశీలించారు. తీర్థంలో చేపడుతున్న ఏర్పాట్లు గురించి ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ ఆర్డీవోకు వివరించారు. డిప్యూటీ తహసీల్దారు సీహెచ్‌భాస్కర్, ఆర్ఐ రామరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శిరీష, ఫెస్టివల్ కమిటీ చైర్మన్ బాలాజీ, సర్పంచ్ కొండా జాన్‌బాబు, ఎంపీటీసీ బైరా నాగరాజు, రాజోలు సీఐ టీవీ నరేష్ కుమార్, ఎస్సై కె.దుర్గా శ్రీనివాసరావు, వీఆర్వో ప్రసాద్, పంచాయతీ రాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

సుజుకీ వారి బంపర్ ఆఫర్స్

సుజుకీ ఆథరైజ్డ్ డీలర్ కంటిపూడి సుజుకీ సంక్రాంతి సందర్భంగా వినియోగదారులకు ప్రత్యేకమైన లక్కీ డ్రా ఆఫర్ల సౌకర్యం కల్పించింది. మొదటి బహుమతిగా మారుతీ సుజుకీ ఫ్రాంక్స్ కారు, రెండో బహుమతిగా అయిదుగురికి సుజుకీ జిక్సర్ ఎస్ఎఫ్ 250 బైక్, మూడో బహుమతిగా 15 మందికి సుజుకీ జిక్సర్ 250 బైక్స్, నాలుగో బహుమతిగా 20 మందికి ఆపిల్ ఐ ఫోన్ (15, 128 జీబీ)ను ప్రకటించారు.

నిత్యాన్నదాన పథకానికి రూ.10వేలు విరాళం

అయినవిల్లి: స్థానిక విఘ్నేశ్వరస్వామివారి ఆలయంలో అమలు చేస్తున్న నిత్యాన్నదాన పథకానికి అమలాపురానికి చెందిన మేడూరి కల్యాణ్ శంకర్, ఆయన కుటుంబ సభ్యులు గురువారం రూ.10 వేలు అందజేశారు. ఈ సొమ్మును ఆలయ అర్చకులు వినాయకరావుకు అందజేశారు. దాతను వేదమంత్రాలతో సత్కరించి స్వామి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

ఆహ్లాదకర వాతావరణంలో విద్యాబోధన

కొత్తపేట: స్థానిక కాంతిభారతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ యాజమాన్యం విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణంలో విద్యాబోధన అందిస్తున్నారు. ఈ విద్యాసంస్థ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తోట శ్రీవాణి పర్యవేక్షణలో సంస్థ నర్సరీ నుంచి పదో తరగతి వరకూ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ విద్యాసంస్థ పర్యావరణ హితమైన పచ్చని చెట్ల మధ్య విశాలమైన తరగతి గదుల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యాబోధనతో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు.